నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

సోమవారం 30 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 30, 2023 | JANAGAON | పేజీలు PAGES : 12


# అభివృద్ధిని చూసి ఆదరించండి

## మరోసారి కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి



ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బొట్టుపెట్టి, పూలు చల్లి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా.. గ్రామాల్లో మహిళా భవనాలు నిర్మిస్తా
- ప్రపంచంలోనే సంక్షేమంలో నంబర్‌వన్‌గా తెలంగాణ
- బీఆర్ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- మండలంలోని ఏడు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఓట్ల అభ్యర్థన
- పల్లా ప్రచారానికి బ్రహ్మరథం పట్టిన పల్లెలు

3



బచ్చన్నపేటలో మండలం ఇటికాలపల్లిలో ప్రచారంలో భాగంగా ర్యాలీగా వస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గ్రామాల వారీగా నాయకులతో సమీక్ష చేస్తున్న మంత్రి దయాకర్‌రావు

# ఊరూరా కారు జోష్..




## జనంతో మమేకవుతున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో ప్రభుత్వం పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- పక్కా ప్రణాళికతో గులాబీ అభ్యర్థులు ముందుకు..
- అభివృద్ధి, సంక్షేమ పథకాలే అస్త్రాలు
- జనగామలో పల్లెపల్లెనా పల్లా ప్రచారం

ఊరూరా ప్రచారంలో కారు దూసుకుపోతోంది. జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ పక్కా వ్యూహంతో ముందుకెళ్తున్నది. పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎక్కడికక్కడ జనంతో మమేకమవుతున్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ తమను గెలిపించాలని కోరుతున్నారు. పాలకుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్, జనగామ నియోజకవర్గాల్లో ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల కార్యకర్తలు గులాబీ గూటికి చేరడంతో పార్టీకి మరింత బలం పెరిగింది. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసంతృప్తులతో ఆగమవుతుండగా బీఆర్ఎస్‌లో మాత్రం ఉరిమే ఉత్సాహం నెలకొంది. బీఆర్ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదివారం బచ్చన్నపేట మండలంలో ప్రచారం చేయగా, ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు.

- జనగామ, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ)

2లో

# కలిసికట్టుగా పనిచేయండి

- బీఆర్ఎస్‌ను గెలిపించండి
- తొర్రూరును అభివృద్ధి చేసింది మనమే..
- కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుంటా..
- మనం చేసిన మంచిని వివరించి ఓట్లు అడగండి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- వివిధ గ్రామాల ముఖ్యనేతలతో ఆత్మీయ సమ్మేళనం

8

# కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలే

- ఆ పార్టీ నాయకుల మాటలకు మోసపోవద్దు
- ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలి
- వారు పాలించే రాష్ట్రాల్లో ఉచిత కరెంటు ఎందుకివ్వట్లేదు?
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి
- గులాబీ పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానం

7




స్టేషన్ ఘన్‌పూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

# బీసీలకు మొండిచేయి

IVలో

మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ



- వెనుకబడిన వర్గాలకు మళ్లీ అన్యాయం
- ఈ సారి ఎక్కువ సీట్లు ఇస్తామని ప్రకటనలు.. ఉమ్మడి జిల్లాలో ఈ వర్గానికి ఒక్కటే సీటు
- 2018 ఎన్నికల్లో మూడు స్థానాల్లో చాన్స్
- కాంగ్రెస్‌పై మండిపడుతున్న బీసీ వర్గాలు